కథ

# స్వయంకృతం

– గోగులపాటి శ్రీధర్ రావు.




ఎప్పటిలా గోవిందరావు అనుష్టానానికి కూర్చుని పూజా కార్యక్రమాలన్నీ పూర్తి చేశారు. భక్తులు కూడా వచ్చి వారి వారి కోరికలు, ప్రశ్నలు నివేదించుకుని సమాధానాలు పొందటం పరిపాటి. భార్య గతించి రెండేళ్ళయ్యింది. సంతానం వుండి కూడా ఒంటరి అయిన ఆయనకు ఆధ్యాత్మిక కార్యక్రమాలూ, అనుష్టానాలే కాలక్షేపం. భక్తులు యధావిధిగానే వస్తున్నారు.

ఆయనకు నలుగురు కూతుళ్ళు. కొడుకుల్లేరు. అందరికీ పెళ్ళిళ్ళు చేసి కాపురాలకు పంపించారు. "ఒక్కడివీ అక్కడెందుకు? మా దగ్గరుండరాదా?' అని వాళ్ళు బ్రతిమిలాడినా ఆయన ఒప్పుకోరు. "నాకేం తక్కువ? దేహదార్ఢ్యం లేదా? డబ్బు లేదా? ఇంకొకళ్ళ దగ్గరుండాల్సిన అవసరం ఏముంది? అంతగా అనారోగ్యంగా వున్నా డబ్బు పడేస్తే ఎవరైనా చాకిరీ చేస్తారు!" అని ధీమాగా అంటుంటారు.

"నా దగ్గరికే ఎవరైనా రావాలి కానీ నేనెవరి దగ్గరికీ వెళ్ళాల్సిన పని లేదు" అని గర్వంగా అందరితో చెప్తుకుంటుంటారు. ఆరోజు మహా నైవేద్యమై తీర్థ ప్రసాదాలు స్వీకరించిన మీదట జనం ఒక్కొక్కరే ప్రశ్నలడిగి సముచిత సమాధానాలు పొంది వెళ్ళిపోయారు. కాని ఒకావిడ మాత్రం వెళ్ళలేదు.

"ఏమ్మా! ఏం కావాలి?"

"ఏమీ లేదు. మీ దయ కావాలి".

"నాదేముంది? అంతా పైనున్నాడే వాడి దయ. మనం నిమిత్త మాత్రులం".

'అది సరేననుకోండి. అయినా మీ దయుంటే చాలు నాకు".

"అంటే?" అర్థం కాలేదు గోవిందరావుకి.

"మీరేమీ అనుకోకపోతే మీ దగ్గరే వుండి దేవునికి కావల్సిన పనులన్నీ చేస్తూ మీ పాదాల వద్ద పడి వుంటాను. మీరు మగవారు. అందునా పెద్దవారు!. ఇంట్లో ఏ సహాయమూ లేదు. ఆడ పనులూ, మగ పనులూ ఒక్కరే చేసుకోవటం ఎంత కష్టమో నాకు తెలుసు. మీ సేవ చేస్తే పుణ్యమూ, పురుషార్థమూ లభిస్తాయి. భగవంతుని భక్తుల్లోనే పరమాత్మ వున్నాడంటారు. మీ శుశ్రూష చేసుకుంటూ, మిమ్మల్ని కనిపెట్టుకుని వుండాలని ఏదో అజ్ఞాత శక్తి పదే పదే నన్ను మీ వద్దకు వెళ్ళమంటూ ప్రేరేపించింది" అంటూ దీనంగా కాళ్ళమీద పడింది.

గురువు గార్కి ఏం చెప్పాలో అర్థం కాలేదు. కాస్త తీక్షణంగా ఆమె వైపు చూశారు. చక్కని రూపం. తగినంత పొడుగు. మంచి అంగ సౌష్టవం. విశాల నేత్రాలు, వయసు ముప్ఫయ్–నలభై లోపు వుండవచ్చు. ఆయనేమీ అనకుండానే–

"మీరు పెద్దవారు. సందేహపడుతున్నారా? దేహం సందేహాలమయం. మనసు మలినం కానంత వరకూ దేనికీ భయపడనక్కర్లేదు. ఉదాహరణకు నేనున్నాను. నాకు వివాహమైంది. ఒక కుమార్తె కూడా వుంది. నా భర్త ఎక్కడికెళ్ళాడో తెలియదు. ఆరేళ్ళ నుంచి అసలు బతికున్నాడో లేదో గానీ లోకం దృష్టిలో మాత్రం నేనే అతణ్ణి వదిలేశానని.... కాని నా మనసు నాకు తెలుసు. నింద భరిస్తున్నాను. కూతుర్ని వాళ్ళ తాత గారింటికి పంపించేశా. ఏకాకినై పోయా. మీ సన్నిధిలో వుంటే కాస్త మనసుకు ప్రశాంతత ఏర్పడుతుందని నా విశ్వాసం. నెల రోజుల నుంచి ఇక్కడి వాతావరణాన్ని గమనిస్తున్నాను. మీ సేవే నా పరమార్థం. కాదనకండి"

## ప్రేక్షకులు మిస్సయిన అందాలు

ఇటీవల విడుదలైన 'ఆ అబ్ లౌట్ చలే' సినిమా కోసం సెక్సీ సుందరి సుమన్ రంగనాథ్ అందాలని తడిసిన బట్టలతోనూ, బట్టలు లేకుండానూ ఎడాపెడా కెమేరాలో బంధించి, చివరికి ఆ సీన్లన్నీ సినిమాల్లో పెట్టకుండా దర్శకుడు ఇంట్లో చూసుకుని లొట్టలేసుకుంటున్నాడు. సుమన్ రంగనాథ్ మాత్రం ఇదేమి పట్టకుండా పోన్లే తీస్తే తీసాడు నా కెరీర్‌కి మంచి బ్రేకు ఇచ్చాడని సంతోషపడిపోతుంది.



అంటూ వినయంగా ప్రాధేయపడింది.

ఆయన ఆలోచనలో పడ్డారు. బోలెడు అనుమానాలు వచ్చాయి. కాని ఏ అనుమానం వచ్చినా, దానికావిడ చెప్పిందాంట్లో సమాధానం కన్పించింది.

"నేను కాస్త ఆలోచించుకోవాలి. రేపు చూద్దాంలే. వెళ్ళు" అని మాత్రం అనగలిగారు.

ఆ రోజల్లా ఆలోచిస్తూనే వున్నారు గురువు గారు. 'ఏమీటీ లేని పోని లంపటం? రోజూ అన్నీ పనులూ చేసుకోవడం కష్టంగా వున్నమాట నిజమే కానీ ఈవిడ్ని తెచ్చిపెట్టుకుంటే లోకం ఏమంటుంది? కూతుళ్ళూ, అల్లుళ్ళూ ఏమనుకుంటారు? తన గడప తొక్కుతారా? అయినా ఈవిడ వుట్టువూర్వోత్తరాలేమిటి? ఇలా అకస్మాత్తుగా రావటం, అన్నీ తెలిసిన దానిలా విశ్లేషించడం...మనసు మలినం కానంత వరకూ ఎవ్వరికీ భయపడనవసరం లేదంటూ తెలియజెప్పటం ..ఏమిటిదంతా?' అని ఆలోచిస్తూనే నిద్రలోకి జారిపోయారు.

*** *** ***

మర్నాడు తెల్లవారు ఝామున నిద్ర లేస్తూనే భగవత్ప్రార్థన చేసుకుంటూ తలుపు తీశారు. ఆమె ప్రత్యక్షం! ఆశ్చర్యపోయారు గురువు గారు. నోట మాట రాలేదు. ఆయన తేరుకునే లోపల ఆవిడ సరాసరి లోపలికెళ్ళి చీపురు పట్టుకుని అన్ని గదులూ, వరండా, వాకిలీ చిమ్ముకుని, వాకిట్లో నీళ్ళు చల్లి, ముగ్గేసింది. దేవుడి దగ్గరున్న మాలిన్యాన్ని తీసేసింది. స్టౌ ముట్టించి నీళ్ళు పడేసింది. గురువు గారు దంతావధానం, మిగిలిన కాలకృత్యాలు తీర్చుకునే లోపల కాఫీ పట్టుకుని తయారుగా నిల్చుంది.


ఆయన ఆశ్చర్యపోయారు. 'తనకి చాలా పని తప్పింది. చలి కాలంలో కూడా చన్నీళ్ళ స్నానం చేయాల్సివచ్చేది. అటువంటిది ఇవ్వాడీ విడ రాకతో వేన్నీళ్ళ స్నానం కూడా సమకూరింది. ఎందుకింత ఉత్సాహం చూపుతోందో నా మీద? అయినా భగవంతుడు నాలాంటి వాళ్ళ కోసమే ఇటువంటి వాళ్ళను సృష్టిస్తాడు కాబోలు! అయినా నాకేం తక్కువ? ఇల్లుంది. డబ్బు పుష్కలంగా వుంది. డబ్బు పడేస్తే ఎవరైనా వచ్చి పని చేస్తారు. కాని ఈమె తనంతట తానే వచ్చి సేవ చేస్తానంటోంది. నా అనుజ్ఞ కోసం కూడా చూడకుండా చొరవ తీసుకుని సేవ చేస్తోంది' అని అనుకుంటూ వుండగా–

"స్నానానికి నీళ్ళు పెట్టాను. స్నానాల గదిలోకి రండి" అని పిలుపు వచ్చింది. స్నానాల గదిలోకి పోగానే

"ఉండండి నేను పోస్తాను" అంటూ చెంబు తీసుకుని నీళ్ళు పోయటం మొదలుపెట్టింది.

"అబ్బ ఎంత నల్లబడిందో వీపు. మురిగ్గా కూడా వుంది" అంటూ సబ్బు తీసుకుని రుద్దటం మొదలు పెట్టింది. పొట్ట, కాళ్ళూ, చేతులూ కూడా ఆమె కంట్రోల్ లోకి వెళ్ళాయి.

"మీకేమైనా అభ్యంతరమా!"అంది మధ్యలో. ఏమనగలరాయన? ఒక్క మాట కూడా మాట్లాడ్డానికి సందివ్వకుండా అన్ని పనులు తానే చేస్తూ, పైగా అభ్యంతరమా? అంటోంది. ఆమె చర్యలన్నీ బాగున్నట్టనిపించాయి. ఎక్కడో దాగివున్న సుఖానుభూతి మళ్ళీ తిరిగి సంక్రమించినట్టయింది. ఇంకా కాసేపు శరీరం ఆమె ఆధీనంలో వుంటే బావుణ్ణు అని అనిపించింది.




"ఊ! కానీయ్"అనే మాటలు అప్రయత్నంగా ఆయన్నోటి నుంచి వచ్చాయి.

ఆయన స్నానమైన తర్వాత సెలవు తీసుకుని వెళ్ళిపోయింది. గురువు గార్కి ఆరోజున పూజ సరిగ్గా జరగలేదు. కారణం ఆయన క్యాడా అంతుపట్టలేదు. పిడుగు పడ్డా సరే ఆయన ధ్యానం లోకి వెళ్ళారంటే బాహ్య ప్రపంచం గుర్తుండదు. అటువంటిది ఈ రోజు అంతా గందరగోళంగా వుండి ఏకాగ్రత కుదరటం లేదు. చాలా ఆశ్చర్యంగా వుంది: ఏదో రకంగా పూజయ్యిందనిపించి భోజనం చేయడానికి మనస్కరించక పాలు తాగి, పక్క తిని విశ్రమించారు. నీరసంగా వుండటంతో నిద్ర వచ్చేసింది. సాయంత్రం నాలుగయ్యేసరికి మెలకువ వచ్చేసింది. కళ్ళు తెరవగానే ఆమె ఎదురుగుండా నేలమీద కూర్చుని వుంది.

"తలుపు వేయకుండా నిద్రపోతున్నారేమిటి స్వామీ! అన్నం తిన్నట్టు కూడా లేదు. ఏమిటి చాలా నీరసంగా కన్పిస్తున్నారు? మా నాన్న గారు అహ్మదాబాద్ వెళ్ళారు బిజినెస్ పనిమీద. అక్కడ ప్లేగు వ్యాధి ప్రబలిందట కదా! వెళ్ళి నాలుగు రోజులైంది. అందుకని ఓసారి అమ్మాయిని చూసి వద్దామని వెళ్ళాను. అదేమిటి అలా వున్నారు? తల నొప్పా? అయ్యో! అమృతాంజనం ఎక్కడుందో! తల పడతానండి" అంటూ కణతలు రుద్దుతూ ఆయన వెనుక నిలబడి వుంది. గురువు గారికి ఈ చర్య ఎంతో హాయినిచ్చినా ఏం మాట్లాడాలో తెలియడం లేదు.

రాత్రికి ఆయన భోజనం చేయరు. అందుకని ఇంట్లోనే ఉప్మా తయారు చేసి పెట్టింది. పాలు కాచి ఆరబోసి ఇచ్చింది.

"ఇక నేను వెళ్ళిరానా? ఏమన్నా అభ్యంతరమా ఇక్కడుంటే?" అని గోముగా అడిగింది.

"రాత్రయింది కదా! ఇప్పుడు ఒంటరిగా ఎక్కడికి వెడతావు? అది సరే ఇంతకీ నీ పేరన్నా చెప్పావు కాను?" అన్నారు.

"మీరడిగితే కదా ఈ దీనురాలి పేరు? నాపేరు సుమతి. నేనూ శుద్ధ శోత్రియ వంశంలో జన్మించిన దాన్నే" అంటూ కింద చాప వేసుకుని పడుకుంది.

గురువుగారు ఆమెను మంచం మీద పడుకోమనలేదు. 'ఎంత ఆలోచించినా ఆమె ఆంతర్యం అంతుబట్టడం లేదు. అన్నీ ఆమే మాట్లాడుతుంటుంది. తనకు మాట్లాడ్డానికి అవకాశమిస్తే గదా! ఏమిటి చేయడం? ఎన్నెన్నో వ్యవహారాల్ని పరిష్కరించ గలిగిన తాను సొంత వ్యవహారంలోనే ఏం చేయాలో, ఎలా నడుచుకోవాలో తోచడం లేదే! కానీ ఎలాగయితే అలాగవుతుంది. ఉన్నన్నాళ్ళు వుంటుంది. తర్వాత డబ్బు పడేస్తే అదే పోతుంది. ధనం మూలం మిదం జగత్ అని ఊరకే అన్నారా!' ఆలోచిస్తూ నిద్రలోకి జారుకున్నారాయన.

తెల్లవారు ఝామున మెలకువ వచ్చి చూసే సరికి సుమతి ఆయన మంచం మీద వుంది. ఆమె చేయి గురువు గారి పొట్ట మీద, కాళ్ళు ఆయన కాళ్ళను పెనవేసుకుని వున్నాయి. ఆయన మెల్లిగా చేయి తీస్తే మళ్ళీ యధాస్థానంలోకి వచ్చింది. సన్నగా కలవరింత విన పడింది. 'వద్దు! వద్దు!! నన్ను మీ నుంచి దూరం చేయవద్దు. అసలే బ్రతుకులో ఒక గమ్యం లేనిదాన్ని. కనికరించండి. మిమ్మల్నే నమ్ముకున్నాను' అని కలవరిస్తోంది.

"సుమతీ! సుమతీ!!"ఆయన చేయి పట్టుకుని కుదిపారు. వెంటనే కళ్ళు తెరిచి–

"స్వామీ" అంటూ గట్టిగా వాటేసుకుంది. గురువు గారు నిశ్చేష్టులైపోయారు. ఆమె చేతులు తీసేద్దామని ప్రయత్నించారు కానీ ఆమె ఆ ప్రయత్నాన్ని సాగనీయక–

"కాసేపిలాగే వుందాం! నాకేదో భయంగా వుంది" అంటూ మొరాయించింది.

గురువుగారు మరో ఇబ్బందిలో పడ్డారు. ఆ శారీరక స్పర్శ ఎంతో సుఖాన్నిచ్చినా పర్యవసానాన్ని ఊహించడం కష్టంగా వుంది. చాలా ఏళ్ళ తర్వాత లభించిన స్త్రీస్పర్శ... ఇంత దగ్గరగా చాలా ఏళ్ళకి...అందునా ఇటువంటి భంగిమలో...ఇలా జరగటం తన అదృష్టమేమో అనుకున్నారు. కొద్ది సేపయిన తర్వాత సుమతి లేచి–

"క్షమించండి! అతిగా ప్రవర్తించానేమో! నాకు కలిగిన భయమే నన్నిలా మీ వద్దకు వచ్చేటట్టు చేసింది" అంది.

"ఊ! కానీ" అని మాత్రం అనగలిగారాయన.

"మీ నిర్ణయం చెప్పనేలేదు ఇంతకీ" అని ఆమె అడగ్గానే గురువుగారు–

"ఊ! కానీయ్" అనే తన ఊతపదాన్ని వదిలారు.

*** *** ***

కాల చక్రం ఆగలేదు. సుమతి గురువు గారింట్లోనే వుండటం అగ్రహారీకులకు చర్చనీయాంశమైంది. గుసగుసలు, పకపకలు వినిపిస్తున్నాయి. "గోవిందరావు–ముద్దుగుమ్మ" అంటూ గోడల నిండా రాతలు చూసి గురువుగారు నిర్ఘాంతపోయారు.

"మతీ! మతీ!!" అని రోజూ పిలిచినట్టు

## సుడి తిరిగిన కరణ్‌జోహార్

నిన్న మొన్నటి వరకూ వెలిసిపోయిన జీన్స్ పేంటూ, టీ షర్టూ వేసుకుని స్టూడియోల చుట్టూ తిరిగిన కరణ్‌జోహార్ అనే కుర్ర దర్శకుడు హఠాత్తుగా ఒకే ఒక్క సినిమాతో హాట్ ఫేవరెట్ అయిపోయే సరికి, బ్లాక్ మనీ నిర్మాతలంతా అతని వెనక పడ్డారు. వేలం పాటలో ఇతని రేటు ప్రస్తుతానికి ఐదుకోట్ల వరకూ వుందని అంచనా. ఇంతకీ ఇతగాడు తీసిన సినిమా ఏంటో తెలుసా? 'కుచ్ కుచ్ హోతా హై' పేరుకు తగ్గట్టుగా ఉంది కదూ!

ముద్దు పేరుతో పిలుస్తూ

"చూశావా ఇది!" అన్నారు.

"ఏమీ లేదు. వాళ్ళ నోరు మూయించాలంటే ఓ రోజున నా మెడలో పసుపుతాడు కట్టేస్తే సరి!"అని రకీమని సమాధానమిచ్చింది. అప్పటికి అంతకంటే గత్యంతరం లేక సరేనన్నారు. ఆమెను ఒదులుకోవద్దని మనసు చెబుతోంది ఎందుకో. కూతుళ్ళు, అల్లుళ్ళు మాత్రం ఆయన చర్యని అసహ్యించుకుని వెలివేశారు.

ఒక సుముహూర్తాన గురువు గారు సుమతి మెళ్ళో తాళి కట్టేశారు. వివాహమైన తర్వాత ఆయన మంచి ఉల్లాసంగా వున్నారు. 'సంసారంలో దాంపత్య సుఖం అందించగలనా?' అని ఆలోచిస్తున్నారు.

"ఈ ప్రకటన చూడండి. ఈ మందు, మాత్రలు వాడితే మళ్ళీ యవ్వనం వస్తుందట! వారం రోజుల్లోనే యువకులౌతారట! నాకు తెలిసిన ఒక ఆయుర్వేదం డాక్టరున్నాడు. ఆయ ఇచ్చిన మందులు, లేహ్యాలు వాడితే మనకొక కొడుకు కూడా పుడతాడు. మీ వంశాంకురం జనిస్తే ఏం పేరు పెడతారు?"ఈ చివరి మాట చాలా ఆనందాన్ని కల్గించింది. గురువు గారికి.

"ఊ! కానీయ్!" అనేశారు. మర్నాడు సుమతి వైద్యుని వద్దకెళ్ళి మందులన్నీ తెచ్చేసింది.

రోజూ పది మాత్రలు, లేహ్యాలూ వాడుతోన్న గురువు గారికి యవ్వనం బదులు నీరసం... కాళ్ళు పీక్కుపోవటం... కను కొలుకుల్లో ప్రాణం వుందన్పించేలా తయారయ్యారు పది [illegible] శక్తి పూర్తిగా కోల్పోయినట్టు ఫీలైపోతున్నారు.

"మతీ! మతీ!!" అంటూ ముద్దు పేరుతో పిల్చారు కాని ఆవిడ లేదు. 'బహుశా రేషన్ తేవడానికి వెళ్ళి వుంటుంది' అనుకుంటూ ఓ రిక్షా మాట్లాడి తనకు పూర్వ పరిచయం వున్న ఆయుర్వేద వైద్యుని వద్దకు మందులన్నీ తీసుకెళ్ళారు.

"ఈ మందులెవరిచ్చారు మీకు? ఇందులో ఏ ఒక్కటీ కూడా బలాన్నిచ్చే మందు కాదు. పైగా నిస్సత్తువ కల్గించేదే! మీకు బాగా నెర్వస్ వీక్‌నెస్ వచ్చేసింది. ఒంటినిండా పొడలు వచ్చేశాయి. మళ్ళీ మామూలు మనిషి కావాలంటే ఓ సంవత్సరం పడుతోంది" అన్నాడు వైద్యుడు. నిరాశతో, నిస్పృహతో రిక్షా దిగారు ఇంటివద్ద. నెమ్మదిగా ఇంట్లోకి ప్రవేశిస్తుండగా ఏవో మాటలు విన్పించాయి.

"ఏమే! ఇన్నాళ్ళు పట్టిందా నీకు ముసలాయన్ని లోబరుచుకోవడానికి? సిగ్గు లేకపోతే సరి!" అంటున్న మగ గొంతు.

"ఏం చేయను? ఆయన గారి ఆస్తులెక్కడున్నాయో తెలుసుకోవాలంటే టైమ్ పట్టదా? అయినా ఇటువంటివి నిమిషాల మీద అవుతాయా? ఈ డాబా ఇల్లు, పోలాయపాలెంలో మూడెకరాల పొలం, హైదరాబాద్ గచ్చిబౌలిలో 1200 చదరపు గజాల స్థలం వుందని వివరాలన్నీ రాసి పంపించాను గదా! ఇంకా ఏమున్నాయో తెలియదు. ఇప్పటికిది చాలు. అన్నీ తయారు చేసుకొచ్చారా? మళ్ళీ ఆయనొచ్చే టైమైంది" అంటోంది మతి. గురువు గారి మతిపోయి కుప్ప కూలిపోయారు. అచేతనులైపోయారు.

అప్పుడే తలుపులు తెరుచుకున్న వ్యక్తి "ఏయ్ ముసలాడా! మర్యాదగా ఈ పత్రాలపై సంతకం పెట్టు. ఆమె భర్త బ్రతికి వుండగానే ఆవిడకు తాళి కడ్తావా! ఏం పూజలు నీవి? ఎంతకు తెగించావ్! నీవు తాళి కట్టినప్పుడు తీసిన ఫొటోలున్నాయి నా దగ్గర. పోలీసులకిచ్చానంటే కటకటాల వెనకుంటావు రేపీపాటికి!" అంటూ పత్రాలు చేతికిచ్చాడు.

"పెట్టను" అందామని అనుకున్న గురువు గారికి నోట మాట రాలేదు. నోరు తడారిపోయింది. నిస్తేజంగా నవ్వేరు.

"ఊ! పెట్టు! త్వరగా పెట్టు ముసిలాడా!" అంటూ గర్జించాడా మనిషి.

బలవంతంగా సుమతి ఆయన మెడను గట్టిగా పట్టుకుంది. తలగడతో ఆయనకు ఊపిరి ఆడకుండా చేసి–

"పెడతావా? పెట్టవా?" అని హుంకరించాడా వ్యక్తి. అరుద్దామనుకున్నా నోరు పెగలటం లేదు గురువు గారికి. చివరి ఘడియలు దాదాపు దాపురించాయని తెలుసుకున్న మీదట సంతకం పెట్టక తప్పలేదు. "స్వయంకృతం" అని మాత్రం అనగలిగారు.

## గోవిందా సంబరం

ఈ సంవత్సరం చివర్లో అమితాబ్ బచ్చన్‌తో పాటు ప్రపంచం అంతా తిరిగి స్టేజ్ షోలిచ్చే కార్యక్రమానికి గోవిందా పేరు కూడా ఖరారు చేశారట. ఈ వంకన ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సతీ సమేతంగా ప్రపంచం చుట్టి రావడమే కాకుండా తిరిగి ఇంటికి ప్రజెంటేషన్లూ, డబ్బు సంచులు కూడా తెచ్చుకో వచ్చునని తెగ సంబరపడి పోతున్నాడు.



